Regd. No. H. Nl. 18.

50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 1-2-1980

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టాట్
కాపీయింగ్ సెంటర్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టాట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు, మార్కుల జాబితాలు, లైసెన్సులు మొదలగునవి కాపీచేసి ఇవ్వబడును

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 5

అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బందిపట్టాలు, ఆంగ్లేర్లు మరియు రేకులు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరాలు విక్రయమండి.

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017

## సమితుల పునర్విభజనలో శాసనసభ్యుల దెబ్బకు దెబ్బ!

- మనుబోలు ఫిర్కాలోని మూడు గ్రామాలు మాత్రం వెంకటాచలం లోనే వుంచాలట!
- పొట్టేపాళెంను ఇందుకూరుపేటనుండి వెంకటాచలం సమితికి తరలించాలట!

తాలూకాల పునర్విభజన అయిపోయింది, ఇప్పుడు సమితులవంతు వచ్చేసరికి శాసనసభ్యులు ఒకరిమీద ఒకరు దెబ్బకుదెబ్బ తీయడానికి, ఎత్తుకు పైయెత్తు వేయడానికి సిద్ధమౌతున్నట్లున్నారు. సమితుల పునర్విభజనమీద శాసనసభ్యుల ప్రతిపాదనలు, సూచనలు వగైరాలను చర్చించడానికి ఇటీవల రెండు సమావేశాలు జరిగాయి. వాటిలో వచ్చిన ప్రతిపాదనలు, జరిగిన తర్జనభర్జనలు వగైరాలు గమనిస్తే, మన శాసనసభ్యులు ఒకరికొకరు ఏ మాత్రం తీసిపోరని అనిపించింది. తమ రాజకీయ ఉద్దేశాలకు, ప్రయోజనాలకు అనుగుణ్యంగా సమితుల ఎల్లలు నిర్దేశించాలనే తపన, తహతహ వారిలో కనిపించింది.

తాలూకాలు, సమితులకు సంబంధించిన ప్రాంతాలను ఏకీకరించాలన్న ప్రతిపాదన ప్రకారం తాలూకాల పునర్విభజన జరిగిపోయింది; జిల్లాలో తొమ్మిది తాలూకాలను 16 గా రూపొందించారు. ఇప్పుడు వాటికి సరిపోయేట్లు సమితులను పునర్విభజించాలి. తాలూకాల పునర్విభజన జరిగిపోయింది కాబట్టి, దానిననుసరించి సమితుల విభజనకూడా జరిగిపోవచ్చు; అందులో మళ్ళీ కొత్త ప్రతిపాదనలు, కొత్త సవరణలు రావల్సిన అవసరంలేదు.

కానీ అంతసాఫీగా సాదాగా జరిగిపోతే రాజకీయమేముంది? రాబోయేవి సమితి ఎన్నికలాయె; వాటికోసం అప్పుడేకొందరు

**సమితుల పునర్విభజన ప్రతిపాదనలు**

పెళ్ళికొడుకులు బాసికాలు కట్టుకొని, కాళ్ళ బొట్లు పెట్టుకొని సిద్ధంగా ఉన్నారాయె మరి అదంతా దృష్టిలో వుంచుకొని సమితుల పునర్విభజన జరిపించకపోతే ఆ పెళ్ళికొడుకులేమవుతారు? అదీ శాసనసభ్యుల ఆరాటం, పోరాటం.

తాలూకాల పునర్విభజనలో నెల్లూరు తాలూకాకు చెందిన మనుబోలు ఫిర్కాను గూడూరు తాలూకాకు తరలించారు. ఇప్పుడు విభజనప్రకారం, మనుబోలు ఫిర్కా అంతా గూడూరు సమితిలో వుండడం సమంజసం. అధికారుల ప్రతిపాదనకూడా వెంకటాచలం సమితి నుండి మనుబోలు ఫిర్కానువిడగొట్టి, గూడూరు సమితిలో చేర్చాలని. ఆ విధంగా జరిగితే తాలూకా, సమితి ఏకీకరణ జరిగినట్లవుతుంది.

కానీ సర్వేపల్లి శాసనసభ్యుడు శ్రీ సి. వి. శేషారెడ్డి మనుబోలు ఫిర్కాలోని మడమనూరు, బండేపల్లి, చెరుకుమూడి గ్రామాలను మాత్రం గూడూరు సమితిలో చేర్చరాదని; వెంకటాచలం సమితిలోనే ఉంచాలని సూచించాడట. అలనాడు పాండవులు రాజ్యమంతా వదలి అయిదూళ్ళిచ్చిన చాలునని కోరినట్లు, శేషారెడ్డిగారు మనుబోలు ఫిర్కానంతట్నీ వదలిపెట్టి ఆ మూడూళ్ళనే ఎందుకు కోరుతున్నాడయ్యా అంటే, మడమనూరు ఆయన స్వగ్రామం కావడం ఒక కారణమట. వెంకటాచలం తన 'స్వసమితి' గనుక, తన స్వగ్రామం అందులో వుండాలని ఆయన అభిలాషట. పోతే మరొక కారణం, వెంకటాచలం సమితి రిజర్వ్‌డయితే, దానికి అధ్యక్షుణ్ణి చేయాలని తాను ఆశిస్తున్న తన అనుచరుడొకడున్నాడట. ఆ అనుచరుడు నెల్లూరు తాలూకా చెందినవాడైనా, మనుబోలు ఫిర్కాలోని ఆ మూడుగ్రామాల్లో ఒకదానిలో ఓటరుగా నమోదు చేయించుకుని వున్నాడట. ఇప్పుడు పునర్విభజనలో ఆ గ్రామాన్ని గూడూరు ఫిర్కా తన్నుకపోతే అతను ఉత్తవాడైపోతాడు. ఆ ఉద్దేశంతో తాలూకాలు, సమితుల ఏకీకరణ జరగాలన్న [illegible] విధానాన్నికూడా మార్చి వేయించి, ఆ మూడుగ్రామాలను వెంకటాచలం సమితిలోనే వుంచాలని శేషారెడ్డి సూచనగా వుంది.

— కొరవ 7వ పేజీలో

## ఇద్దరు శాసన సభ్యుల స్పర్థ ఎక్కడకు దారితీస్తుంది?

ఒకేపార్టీలో, ఒకేవర్గంలో, ఒకే నాయకత్వం క్రిందవుంటూ శాసనసభ్యులు బహిరంగంగా పోట్లాడుకున్న సాదృశ్యం నెల్లూరుజిల్లావరకు వున్నట్లు ఈ పరిశీలకుడికి స్ఫురణకు రావడంలేదు. గోపాలరెడ్డి, ఏ. సి. సుబ్బారెడ్డి వర్గాలంటూవుండినాయి; ఆనం- ఆనం వ్యతిరేకములంటూ వుండినాయి. అంతేకాని వర్గంలోనే అంతర్వర్గం ఒకటి ఏర్పడి కీచులాడుకోలేదు కాని ఇప్పుడు ఆ కొరతా తీరిందనుకోవలసి వస్తున్నది.

మొన్న 20 తేదీ శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, 22 తేదీ శ్రీ సి. వి. శేషారెడ్డి హైదరాబాదు ప్రయాణమట. రైల్వే స్టేషన్లో పెద్ద హడావిడి. మొదటిరోజు వందమందికిపైగా అనుచర సహచర బృందం సుబ్బారెడ్డిగార్ని పూలమాలలతో ముంచి ఎత్తారట; పూలబాటను పరచి దానిమీద నడిపించారట, జై జై నినాదాలతో మారు మోగించారట. ఈ వేడుకను, ఆనందోత్సవాన్ని కన్న విన్న అమాయక జనం సుబ్బారెడ్డి మంత్రి అయ్యాడని, పదవీ స్వీకారానికి పోతున్నాడని, అందుకే ఈ ఆనందపు వీడ్కోలని అనుకోవడం జరిగింది. అనుకోవడమేమిటి, అడిగేవారికి సమాధానం చెప్పలేకపోయాము.

**జిల్లా రాజకీయాల్లో ఒక అంతుతేలని ప్రశ్న**

మూడోరోజు, అంటే 22తేదీ, శేషారెడ్డిగారి ప్రయాణం, పుష్పవిలాపంలాంటిగాలేదుకాని, జనసందోహంమాత్రం చాల ఎక్కువట. పెద్దవీడ్కోలట. గొప్పహంగామాఅట. యాభైఏళ్ళ [illegible] రాజకీయజీవితం కలిగి, రాష్ట్రంలో కేంద్రంలో మహోన్నతపదవులనధిష్టించిన డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు దూరంగాఒకమూల; రాజకీయాలలో చిన్న, పెద్దను, పిట్టపిల్లలను ఎన్నోదశాబ్దాలుగాచూస్తున్న అనుభవ రాజకీయ నాయకుడు శ్రీ జె. సి. కొండయ్య యింకోమూలం ప్లాట్‌ఫారంమీద ఈతాగాన్ని చూస్తుండినారట వాళ్ళు ముక్కుమీద వ్రేలువేసుకొనేవిధంగా వుండిందట ఆ అసందర్భపు వీడ్కోలు. జనం ఈయనా మంత్రికాబోతున్నాడని అనుకున్నారోలేదో తెలియదుకాని, ఏదో పెద్దవిశేషమని మాత్రం అనుకున్నారట. ఈ రెండుసన్నివేశాలు జిల్లావ్యాప్తంగా పెద్దకాలక్షేపపు విషయాలయ్యాయి.

ఇంతకూ ఏనాడూలేని ఈ బహిరంగ ప్రదర్శనలు ఎందుకు ఏర్పాటైనట్లు? వాళ్ళకు మంత్రిత్వాలు కాదుగదా, అదనంగా ఏ చిన్నపదవికూడారాలేదు. శాసనసభ్యులుగానే పోయారు, శాసనసభ్యులుగానే తిరిగివచ్చారు. గతంలో ఎన్నోసార్లు పోయారు, ఎన్నోసార్లు వచ్చారు. అయినా ఇటువంటి వేడుకలు వేషాలు ఏనాడూలేదు. మరి ఈసారి ఇవెందుకుపూనిపట్టాయంటే తమ నాయకుని ఆధిక్యతనుచాటడానికి వారిఅను

—కొరవ 7వ పేజీలో

మీ ఆభరణాలకు భద్రత కావాలా?
ఇవ్వండి పెండ్లికుమార్తెకు మా బీరువాలు



భద్రతకు... మన్నికకు... క్వాలిటీకి...
మా స్టీలు బీరువాలనే వాడండి.

మాచే తయారుచేయబడిన సోఫాకమ్ బెడ్స్, పైప్‌ఫోల్డింగ్ కాట్స్, అల్యూమినియం ఫర్నిచర్ మరియు అన్నిరకముల ఫర్నిచర్ మావద్ద హోల్‌సేల్‌గా రిటైల్‌గా విక్రయించబడును.

ఒక్కసారి మా షోరూం కు విచ్చేయండి.

శ్రీ విజయలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్
నెల్లూరు-1
జైహింద్ పార్కు దగ్గర.
Please Contact. 1879
J.C.A.

# శాసనసభ్యుల స్పర్థ (మొదటి పేజీకొరవ)

ఏయిలు పోటాపోటీగా చేసిన హంగామా అది ఆఖరున తేల్చారు. నాయకుని పట్ల తమ ప్రేమగౌరవాలను ప్రదర్శించ చేయడం తప్పుకాదు గాని, దానికి కొన్ని సంప్రదాయాలున్నాయి. అనవసరపు ఆర్భాటం అనర్థానికి హేతువవుతుంది. దానికన్న మర్యాదస్తులైన నాయకులు లేరాని, అనుచరులుగారు ఆ విషయాన్ని వారు ఆమాత్రం గ్రహించలేకపోయారా? వివారించలేకపోయారా?

ఇటువంటివి కొత్తేమీకాదు. ఇటువంటి విజయోత్సవాలు ఒకటి వదిలేస్తున్నట్లు ఒకసారి ఒక మిత్రుడు ఈ పరిశీలకుని దృష్టికి తెచ్చారు. నెల్లూరు పరిసరాల్లో మంత్రి జనార్దనరెడ్డిగారి పర్యటన కార్యక్రమం. తిరిగివస్తూ ద్వారకపాకలో ఒక విప్పారిందా అనం: జేజే నినాదాలు. ఒక సభలో నాలుగు మూలలనుండి తరచుగా వచ్చిన జైజై నినాదాలు. జనార్దనరెడ్డికి కాదు. ఇంకొకరికి. అవ్యక్తికి జేజేలు కొట్టేవాళ్ళు అక్కడ లేరు. ఈ పరిశీలకుని ఆశ్చర్యాన్ని గమనించిన ప్రక్కవ్యక్తి చూపెట్టారు. నాలుగు మూలలా నినాదాలిస్తుండినవారు బస్సులోవచ్చిన అతిథులే. ఇది మంచిదికాదని, దీనివల్ల ప్రతిష్ఠపెరగదని, పలుకుబడిరాదని చిరకాలమిత్రుడైన ఆవ్యక్తికి చెప్పాలనుకున్నాను. మంచికి చెప్పినా చెడ్డ ఎదురవుతుందేమోనని సందేహంతో వూరుకున్నాను. ఈ కిరాయి జేజేల పద్ధతి ఎవరు అనుసరించినా అనుమతించినా మంచిదికాదని మా అభిప్రాయం.

కె. వి. సుబ్బారెడ్డి, సి. వి. శేషారెడ్డి అసెంబ్లీ ఎన్నికల సమయంలోను, ఆ తర్వాత ప్రాణమిత్రులు. ఇద్దరూ ఒకటిగా తప్ప, ఒక్కరుగా కనుపించేవారుకాదు. హైదరాబాదుకుకూడా జంటగాతప్ప ఒంటిగా ప్రయాణించేవారుకాదు. ఒక్క మాటలో చెప్పాలంటే వాళ్ళిద్దరు జోగొట్లు ఒకటి; అలువంటి ఆటి ఏమైందో, ఎవ్వరిదో మాకు తెలియదు. అంతరంగికంగా ఏర్పడిందేమో, బయటకు ప్రదర్శితంగాలేదు మొన్న స్పష్టా ప్రదర్శనాలే మొట్టమొదటి బహిరంగ ద్వేషం! కారణాలేమో మేము వూహించలేకపోతున్నాము. 'సరిహద్దుల దురాక్రమణ' ప్రధాన కారణమంటారు. సరిహద్దు దాటిన తర్వాత హద్దుమీరడాలు ఇంకెన్నైనా వుంటాయి. ఇవి వాళ్ళమధ్య, వాళ్ళ అనుచరులమధ్య రాజుకొంటూ మొన్నమండింది: సకాలంలో ఆర్పకుంటే ఆమంటలు ఎక్కడకు వ్యాపిస్తాయో చెప్పలేము.

చెప్పదగింది చాలవుంది. వీళ్ళిద్దరి స్పర్థ లనుగూర్చి కాదు; కొందరి 'అతి' ప్రవర్తననుగూర్చి! కొందరిచెలాయింపుమరీఎక్కువైపోయింది సమయము, సందర్భము వచ్చినప్పుడు వాటినిగూర్చి మాట్లాడుకుందాం. ఇప్పుడు ఈ ఇద్దరి స్పర్థలవిషయం జనార్దనరెడ్డిగారికి తెలియదా? స్పష్టా ప్రదర్శనాల సంగతి వినలేదా? ఇవి కొనసాగడం పార్టీకి మంచిదికాదు; ఆయనకూ మంచిదికాదు. అవి ఇంకా పెద్దవికాకముందే చెడుఫలితాలకు దారితీయకముందే సర్దుబాటు చేయడం అవసరం.

జిల్లా రాజకీయాల్లో తలెత్తుకోవలసిన విషయాలు చాలావున్నాయి. వాటిని పత్రికల్లో ప్రస్తావించడమా? చూద్దాం!

—మా రా. ప.

★

## సమితులు
(మొదటిపేజీ కొరవ)

ఇదిట్లావుండే, శాసనసభ్యుడు శ్రీ కె.వి. సుబ్బారెడ్డి ఇంకొక ప్రతిపాదన తెచ్చి పెట్టున్నారు. తాలూకాల పునర్వ్యవస్థీకరణలో ఇందుకూరుపేట తాలూకాలో చేర్చబడిన పొట్టేపాళెం గ్రామాన్ని వెంకటాచలం సమితికి తరలించాలని ఆయన సూచనట. న్యాయంగా అయితే పొట్టేపాళెం ఇందుకూరుపేట సమితిలోనే ఉండాలి. కానీ సుబ్బారెడ్డి ఆ ఒక్క గ్రామాన్ని మాత్రం వెంకటాచలం సమితితో కలపమని కోరడంకే అందుకుకారణం పాలనా సౌలభ్యమూకాదు, ప్రజాసౌకర్యం అంతకంటే కాదు. ఇదికూడా రాజకీయ చదరంగమే! ఇందుకూరుపేటసమితికి అధ్యక్షుడు కావాలని ఉబలాటపడుతున్న ఒకానొక పొట్టేపాళెంవాసి సి.వి. శేషారెడ్డి అనుచర బృందంలోముఖ్యుడట, ఆయన ఒకప్పుడు సుబ్బారెడ్డికి సన్నిహితంగావుండి, తర్వాత కె.వి.సి.వి.శిబిరాల్లో సి.వి. సరసన చేరినవాడట. ఆయన్ను ఇందుకూరుపేట సమితి రాజా కానివ్వకుండా అడ్డుకొని, శేషారెడ్డిమీద దెబ్బకొట్టే తీయడానికి సుబ్బారెడ్డి పొట్టేపాళెం ను వెంకటాచలంకు తరలించమని కోరుతున్నట్టున్నారు.

లోగడ సమితుల ఏర్పాటు జరిగినప్పుడు, ఆనాటి 'జటనాయకులు' తమ రాజకీయ ప్రయోజనాలదృష్ట్యా ఒక్కొక్క సమితిలో ఊళ్ళు చేర్పించడం, తొలగించడం చేశారు! ఆనాడు వాళ్ళ మాట ఉత్తర్వుగా చెలామణి అయిందిగనుక, ఇష్టారాజ్యంగా జిల్లాతో ఆటలాడుకున్నారు విడమున పిర్కా పొదలకూరు సమితిలో చేరిందంటే, అది ఆనాయకుల హస్తలాఘవమే! ఐతే ఇప్పుడు జరుగుతున్నది మాత్రం అందుకు భిన్నంగా ఉందా అన్నది మనబోటట్లకు కల్గే ప్రశ్న. ఆనాడు రాజకీయ దురుద్దేశాలతో సమితుల విభజన జరిగితే, ఈనాడూ ఆ ఉద్దేశాలకోసే సమితుల పునర్వ్యవస్థీకరణ చేస్తున్నారు. తక్కువతిన్నదెవరు చెప్పండి? అధికారపీఠమెక్కితే 'బ్రమ్మకైనా పుట్టు రిమ్మ తెగులు'!

ఇక వివాదాస్పదంకాని సూచనలలో ముఖ్యమైంది- కోట సమితినుండి బల్లవోలు పిర్కాకు చెందిన బల్లవోలు, చింతవరం, పొన్నవోలు, ఏరూరు, మోమిడి, తమ్మినపట్నం, అర్దేపల్లి, గొల్లపాళెం గ్రామాలను గూడూరు సమితికి బదిలీ చేయడం. ఇది అధికారుల ప్రతిపాదన ఈ గ్రామాలు గూడూరు తాలూకాలో చేర్చబడ్డాయిగనుక, గూడూరు సమితిలోకి రావడం సబబే ఈ మార్పువల్ల శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి 'రాజ్యం' గూడూ రక్షితుంది: ఆయనకు నల్లపరెడ్డివారితో ముఖాముఖి యుద్ధం తప్పిపోతుంది.

ఇంకొక ముఖ్య ప్రతిపాదన- ఇందుకూరుపేట తాలూకాకు ప్రధానకేంద్రం నెల్లూరులో వుండాలని కలెక్టరు సూచించారట. మంచి సూచన. ప్రజలకు ఎంతో సౌకర్యంగా వుంటుంది.

మిగిలిన వాటిలో విశేషాలేమీ లేవు. ఈ ప్రతిపాదనలమీద 5 లేక ముఖ్యమంత్రి అగ్గైరాజు తిరుపతిలో సమావేశమై నిర్ణయాలు చేయబోతున్నారు. సమితుల తుదిస్వరూపం అప్పుడు వెల్లడవుతుంది.

★



పార్లమెంటు సభ్యుడు పెంచలయ్య అభినందనసభలో ఉపన్యసిస్తున్న పి. వీరయ్య, మంత్రి జనార్దనరెడ్డి, పెంచలయ్య వి. విద్యయ్య

## (6వ పేజీ కొరవ)

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | (పాతవి) | 1250.00 |
| ,, | (కొత్తవి) | 900.00 |
| ,, | 9672 | 900.00 |
| ,, | 9674 | 920.00 |
| వసూరి | | 1000.00 |
| బంగారు పవను | (8 గ్రా) | 960.00 |
| వెండి | (10 గ్రా) | 38.00 |


★



గునుపాటి రమణారెడ్డిగారి
సప్తమ వర్ధంతి
సందర్భంగా మా శ్రద్ధాంజలి.

— కుటుంబసభ్యులు.


మల్లెపువ్వు తెల్లదనం – మంచులాంటి స్వచ్ఛత
అత్యధిక ఫలితం – అత్యల్ప వ్యయం
ఈ నాలుగు గుణాల మేళైన సంగమం




నిర్మా జెస్ట్
సింతటిక్ డిటర్జెంట్ పౌడరు

ISI గుర్తుపొందిన
డిటర్జెంట్ పౌడరు

మన దేశప్రజల ఆదరం పొందిన విరూపమానమైన
డిటర్జెంట్ పౌడరు

కిలోకి 400 గుడ్డలు శుభ్రపడతాయి.
ఒక్కసారి ఉతికి చూడండి - మళ్ళీ మళ్ళీ మీరేకావాలంటారు!

— ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్లు —

శ్యామల ఏజన్సీస్ & డిస్ట్రిబ్యూటర్స్
నెం. 16, మునిసిపల్ బిల్డింగ్స్, ఏ. సి. బొమ్మవద్ద, ట్రంకురోడ్డు, నెల్లూరు-524001
ఉత్పత్తిదారులు :- ఉమామహేశ్వరి కెమికల్స్, క్విలన్, కేరళ

★ స్టాకిస్టులుగా వుండదలచినవారు వెంటనే సంప్రదించండి. ★

